76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

రాజధాని వార్తలు దినపత్రికలో
పనిచేయుటకు నబ్ ఎడిటర్లు, రాష్ట్రవ్యాప్తంగా ఎడ్వర్టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, రిపోర్టర్‌లు కావలెను
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
76809 94755
rajadhanivartalu1@gmail.com

రాజధాని వార్తలు

Voice of Voiceless

అమరావతి సంపుటి : 4 సంచిక 14, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 24 - ఆదివారం 30 డిసెంబర్, 2018

వివరాలు2లో...

అనూహ్య హంతకుడికి ఉరి శిక్ష

వివరాలు3లో...

ప్రథమ మహిళా ఐపిఎస్ అన్నా రాజం ..

వివరాలు4లో...

శ్వేతసౌధంలో క్రిస్మస్ వేడుకలు

వివరాలు4లో...

33 రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గింపు!

ఎస్ఆర్ఎంలో 'స్మార్ట్ క్లాస్'

- ఏపీలో తొలి ప్రయోగాత్మక బోధన
- విద్యార్థులకు బహుళ ప్రయోజనకరం

రాజధాని వార్తలు, అమరావతి : అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విశ్వవిద్యాలయ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన 'స్మార్ట్ క్లాస్'ను ప్రారంభించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన తరగతులను నిర్వహించాలన్న ఉద్దేశంతో దీన్ని ప్రారంభించినట్లు యూనివర్సిటీ ప్రొ వీసీ డాక్టర్ డి.నారాయణరావు పేర్కొన్నారు. తరగతి గదిలో 360 డిగ్రీల పరిధిలో తిరిగే శక్తివంతమైన కెమెరాలు, ఎల్ఈడీ స్క్రీన్స్, కంప్యూటర్లు ఉంటాయనీ, ప్రొఫెసర్ బోధించే పాఠాలన్నీ సెకన్ల వ్యవధిలో కంప్యూటర్లలో నిక్షిప్తంగా అవుతాయని నారాయణరావు పేర్కొన్నారు. క్లాస్ ముగిశాక ఏదేని సబ్జెక్టులో విద్యార్థులు ఎవరికైనా ఏదేని సందేహం తలెత్తితే తిరిగి పూర్తి పాఠాన్ని వినే అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల విద్యార్థులు త్వరగా విషయాన్ని అర్థం చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రపంచంలోని ఏ యూనివర్సిటీ విద్యార్థి అయినా ఎస్ఆర్ఎం వెబ్‌సైట్ ద్వారా ఇదే పాఠాన్ని వినే సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. ఏపీలో తొలిసారి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ స్మార్ట్ క్లాస్ సదుపాయాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని డాక్టర్ నారాయణరావు వివరించారు. అనంతరం

- మిగతా 2 లో

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

- రూ.8 వేల కోట్లతో స్మార్ట్ సిటీల అభివృద్ధి
- ప్రభుత్వానికి విలువైన సూచనలివ్వండి
- అంతర్జాతీయ సదస్సులో శాసన సభాపతి డాక్టర్ కోడెల

రాజధాని వార్తలు, అమరావతి : మానవ మనుగడకు ఎంతో దోహదపడే విధంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైనా ఉందని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఉద్యోగులు, శాస్త్రవేత్తలు, మేధావులు ఇందుకోసం సంయుక్తంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉదయం 'ఆదర్శ నగరాల కోసం హరిత ఇంధన శక్తి- సాంకేతికత' అన్న అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు ప్రారంభించారు. అనంతరం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి. సత్యనారాయణన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో శాసన సభాపతి కోడెల ప్రసంగించారు. రానురాను పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందంటూ, అడవుల నరికివేత కారతణంగా సకాలంలో వర్షాలు కురియడం లేదన్నారు. వాయు కాలుష్యం పెరిగి ఓజోన్ పొర దెబ్బతింటుందన్నారు. పరిశ్రమల నుండి వెలువడే రసాయనిక వ్యర్థ జలాలు తాగునీటి వనరులను కలుషితం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణ

- మిగతా 2 లో

ఇంటర్ విద్యార్థులకు హాజరు తప్పనిసరి

రాజధాని వార్తలు, విజయవాడ : ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు సరికొత్త నియమాలను అమలులోకి తీసుకురానుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటర్మీడియట్ సైన్సు విద్యార్థులకు 60 శాతం హాజరు ఉంటేనే వార్షిక పరీక్ష రాసేందుకు అనుమతించాలని నిర్ణయించుకుంది. ఈ నిబంధనలను రానున్న విద్యా సంవత్సరం నుంచి అమలులోకి తీసుకురానుంది.

ఆన్‌లైన్ హాజరు విధానం అమలు

ఇప్పటికే ఈ నిబంధన ఉన్నప్పటికీ కొద్దిపాటి సాంకేతిక లోపాల వల్ల దీనిని అమలు చేయలేకపోయారు. ఆన్‌లైన్ హాజరు విధానాన్ని ప్రధానలోపంగా పరిగణిస్తూ.. ఈ ఏడాది బయోమెట్రిక్, ఆన్‌లైన్ హాజరును ప్రవేశపెట్టారు. వీటి సహాయంతో విద్యార్థి హాజరు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయిపోతుంది. ఈ కొత్త సదుపాయాలతో విద్యార్థుల హాజరుశాతాన్ని కచ్చితంగా 60 శాతం ఉండేలా చర్యలు తీసుకునేందుకు ఉపయోగపడుతుంది.

ఆర్ట్స్ విద్యార్థులకు ఫైన్‌తో.

కేవలం సైన్స్ విద్యార్థులకే ఈ నిబంధనలు వర్తిస్తాయి. మిగిలిన ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులందరికీ 60 శాతం కంటే తక్కువ హాజరు ఉన్నా కాండినేషన్ ఫీజు ద్వారా పరీక్షలకు అనుమతిస్తారట. అందులోనూ విభాగాల వారీగా వసూలు చేస్తారు. గైర్హాజరీ 10 రోజులు తక్కువగా ఉంటే రూ.200, 18 రోజులు తక్కువగా ఉంటే రూ.250, అంతకంటే తక్కువగా ఉంటే రూ.400ల వరకూ కాండినేషన్ ఫీజు వసూలు చెల్లించాలట.

ప్రాక్టికల్స్‌లోనూ జంబ్లింగ్ విధానం

సాధారణ రుసుముతో ఫీజు చెల్లించేందుకు గడువు ముగిసినా రూ.2,000 అపరాధ రుసుముతో ఫీజు చెల్లించేందుకు ఇంటర్మీడియెట్ రెగ్యూలర్‌గా ఉండే సదుపాయాన్ని మరోసారి ముందుకు తెచ్చింది. విద్యా విధానంలో ఇటీవలే ఆరంభమైన జంబ్లింగ్ విధానాన్ని ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల్లోనూ అమలుచేయనున్నారు. 2019 ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం కానున్న ప్రాక్టికల్స్‌ను వీలైనంత వరకు ప్రభుత్వ కళాశాలల్లోనే నిర్వహించడ ప్రయత్నం చేయనున్నారు. నిఘా కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఏర్పట్లు త్వరితగతిన పూర్తి చేయాలంటూ జిల్లా అధికారులకు జారీ చేసింది.

రెండో ఏడాదికి కూడా గ్రేడింగ్

ఇప్పటివరకూ గ్రేడింగ్ విధానాన్ని మొదటి సంవత్సరం వరకూ పరిమితం చేసిన ఇంటర్మీడియట్ బోర్డు రెండో ఏడాది కూడా వర్తించేలా చర్యలు తీసుకోనుంది. ఇంటర్ బోర్డు పరీక్షలు జరిగే సమయంలో అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికలు కూడా జరగనుండటంతో వాటికి అనుగుణంగా సమయంలో మార్పులు చేపట్టింది.

పంచాయతీ కార్యదర్శుల పోస్టులకు నోటిఫికేషన్..

అమరావతి : గతంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 వేల పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే డీఎస్సీ..పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల అయ్యాయి. తాజాగా, మరో 1051 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల అయింది. ఏపిలో ఉద్యోగాల భర్తీకి నిర్ణయాలు జరుగుతున్నాయి. ఏపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఏపీసీఎస్సీ భర్తీ కి సంభందించి నోటిఫికేషన్లు విడుదల చేస్తోంది. అందులో భాగంగా.. రాష్ట్ర వ్యాప్తంగా 1051 పంచాయతీ కార్యదర్శుల పోస్టు లకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 27 నుంచి జనవరి 19 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఏపిపిఎస్సీ విడుదల చేసిన పోస్టుల వివరాలు చూస్తే..శ్రీకాకుళం- 107, విజయనగరం- 119, కర్నూలు-88, విశాఖ- 105, తూ.గో- 92, ప.గో- 21, కృష్ణా- 19, గుంటూరు- 48, ప్రకాశం- 167, నెల్లూరు- 62, చిత్తూరు- 134, అనంతపురం- 38 పోస్టుల భర్తీకి సంబందించి ఈ నోటిపికేషన్ జారీ అయింది.ఈ క్యాబినెట్ సమావేశంలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పోలీసు శాఖలో పదోన్నుతుల కు ఏపీ క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. వివిధ జిల్లాల్లో హెడ్ కానిస్టేబుళ్ల పోస్టులు, పదోన్నతులకు ఆమోదముద్ర వేశారు. అలాగే 566 ఏఎస్ఐ పోస్టుల మంజూరుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే మరిన్ని పోస్టుల భర్తీ ప్రక్రియకు నోటిఫికేషన్లు జారీ అయ్యే అవకాశం ఉంది.

త్వరలో వార్తా పత్రికల ఫెడరేషన్ శాఖ ఏర్పాటు

రాజధాని వార్తలు, అమరావతి : నవ్యాంధ్రలో ఆల్ ఇండియ చిన్న, మద్య తరహా వార్తా పత్రికల ఫెడరేషన్ శాఖను ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు గురిందర్ సింగ్ రాజధాని వార్తలు ఎడిటర్ హూస్సేన్ ఖాన్‌తో తెలిపారు. రాజధాని అమరావతిలో త్వరలో ఏర్పాటుచేస్తున్నారన్నారు. పత్రికలు, ప్రచురణకర్తల ప్రింటర్స్ సమస్యల పరిష్కారానికి ఈ సంస్థ పనిచేస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పనిచేసే ఈ శాఖలో చిన్న, మద్య తరగతి వార్తా పత్రికల యాజమాన్యాలు చేరవచ్చన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి తమ సమస్యల పరిష్కార వేదికగా ఈసంస్థ పనిచేయనున్నదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రాజధాని వార్తలు ఎడిటర్ హూస్సేన్ ఖాన్‌ను కన్వినర్‌గా రాష్ట్ర కార్యవర్గ కమిటీని త్వరలో ఏర్పాటుచేయనున్నారని తెలిపారు.

ఎన్నికల బరిలో జనసేన

రాజధాని వార్తలు, విజయవాడ : సంక్రాంతి నుంచి జనసేన ఎన్నికల బరిలోకి దూకే క్రాంతి సమయం ఆరంభం కానుందని పవన్ కళ్యాన్ తన ట్విట్టర్ లో పోస్టు చేయడం జనసేన కార్యకర్తలు..పవన్ అభిమానుల్లో జోష్ తీసుకొస్తోంది. ఇకపై అమరావతిలో అందరికీ అందుబాటులో ఉంటానని ప్రకటించారు. సూర్యుడు ఉత్తరాయణంలోకి వచ్చే సంక్రాంతి నుండి జనసేన ఎన్నికల బరిలోకి దూకే క్రాంతి సమయం ఆరంభం కానుంది. అందుకే జనవరి ఒకటి నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలతో పాటు ఇక నాయకులందరికీ అమరావతి లో అనుక్షణం అందుబాటు లో ఉంటా..అంటూ పవన్ కళ్యాన్ ట్వీట్ చేసారు. జనసేన ప్లీనరీ నుంచి పవన్ తన రాజకీయ కార్యాచరణ వేగవంతం చేసారు. అందులో భాగంగా.. శ్రీకాకుళం- ఉభయ గోదావరి - అనంతపురం జిల్లాల్లో పర్యటించారు. కవాతులు నిర్వహించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూ...ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తూ వపన్ సభలు

- మిగతా 3 లో

అష్రఫ్ మెటర్నిటీ,ఇ,ఎన్‌టి.& మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మొహిద్దీన్ ఎస్టేట్, సైంట్ జాన్స్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, అధికార్ హోటల్ దగ్గర, విజయవాడ - 520010
: 0866 2475087, 7093781581,8500245786

రాజధాని వార్తలు కథనం

ఒకే దెబ్బకు రెండు పిట్టలు ?

కల్వకుంటల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ప్రత్యేక తరహా రాజకీయనాయకుడు. ఆయన కాలికి బలపం కట్టుకొని దేశం అంతటా తిరిగి పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగారు. అంతేకాకుండా రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నికై ఆయన 23 తేదీ నుంచి దేశ పర్యటన మొదలుబెట్టపోతున్నారు. అదీ ఆంధ్రప్రదేశ్ నుంచి... మొదట విశాఖపట్నంలో దిగి శారదా పీఠాన్ని సందర్శించి, ఎన్నికల ముందు కార్యసిద్ధి యాగం చేయించిన స్వామి స్వరూపానంద ఆశీస్సులు తీసుకుంటారని తెలుస్తోంది. ఆపై భువనేశ్వర్ చేరుకొని సాయంత్రం ఆరుగంటలకు ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్‌తో కలసి, తర్వాతి రోజు జగన్నాథ ఆలయాన్ని సందర్శిస్తారని తెలుస్తోంది. ఒక ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలను దర్శించడంలో ప్రాముఖ్యత లేదుకాని, కాంగ్రెస్, బీజేపీలను కాదని మూడో ఫ్రంట్‌కోసం ఆయన పర్యటనలు చేపట్టడం ఆశ్చర్యకరమే ఎందుకంటే ఆయన మరీ అంతసీనియర్ ముఖ్యమంత్రి కాదు. కేవలం నాలుగున్నరేళ్ల అనుభవం మాత్రమే ఉంది. అయితే ఆయనకు ఆహ్వానాలుపలికేవారికి కొదవేలేదు. అయితే దేశరాజకీయాల్లో ఆయన తన ప్రతిభాపాటవాలు చూపడం ఎలా ఉన్నా, పక్కనున్న తెలుగు రాష్ట్రంలో మాత్రం ఆయన ప్రభావం ఎక్కువగానే ఉంటుందని భావించవచ్చు.

తెలుగుదేశం పార్టీ అధినేత మా రాష్ట్రంలో వేలుపెట్టాడు కాబట్టి మేముకూడా అక్కడి రాజకీయాల్లో ప్రవేశిస్తామని కేసీఆర్ తనయుడు కేటీఆర్ ఎన్నికల ప్రచారంలోనే స్పష్టం చేస్తే, ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం చంద్రబాబుకు రిటన్ గిఫ్ట్ ఉంటుందని కేసీఆర్ తేల్చిచెప్పారు. ఇదే సమయంలో చంద్రబాబు మైనార్టీ ముస్లింలకు వ్యతిరేకంగా చేపట్టిన చర్యలపై ఎన్నికల్లో ప్రచారం చేస్తానని ఎంఐఎం నేత అసదుద్దీన్ అక్బర్ ప్రకటించారు. వీరిద్దరూ కలసి దేశవ్యాప్తంగా పర్యటనలు చేపట్టడం కోసం రెండు హెలికాప్టర్లను కూడా సిద్ధం చేసుకున్నారు.

వారిక్కడ చేపట్టే ప్రచార కార్యక్రమంలో ఒక్క చంద్రబాబుపైనే లక్ష్యం ఉంచుతారనుకుంటే పొరపాటే.. ఆ కార్యక్రమం ద్వారా పవన్ కల్యాణ్ నెలకొల్పిన జనసేనకు కూడా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయనడంలో సందేహం లేదు. వాస్తవానికి పవన్‌లో రాజకీయ లక్షణాలు ఏమాత్రం లేవు.. సినిమాల ద్వారా వచ్చిన అభిమానులు మాత్రమే ఆయనకు ఉన్నారు. ఆయన భాష, హావభావాలు, శారీరక కదలికలు పరిపక్వతను సూచించవు. సినిమాల ద్వారా వచ్చే వెర్రి అభిమానులే కాని, ఆయనలో రాజకీయ పరిణితి, నిలకడతనం, ఓర్పు, సహనం ..ప్రత్యర్థులపై ప్రయోగించే వ్యాఖ్యలు ఎటువంటి పరిస్థితిలోనూ అతికొద్ది మందికి తప్ప ఎవరికీ నచ్చవు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన విద్యార్థులు, మహిళలు, రైతులు, కార్మికులు,ఉద్యోగుల మనస్సు గెలుచుకోవడంలో బాగా వెనుకబడ్డారు. ఏ ప్రాంతంలో కెళితే అక్కడే పోటీ చేస్తానడం, నాకు కులాలు లేవంటూనే తన వర్గ ప్రజలు ఎక్కువగా ఉన్న చోట ఆవేశంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారు. ఈ సమయంలో కేసీఆర్, ఒవైసీలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశించి పవన్‌కు వత్తాసిస్తారనుకోవడం అత్యాశే.. అంటే తెలంగాణ రాజకీయాలు ఇక్కడ ప్రవేశిస్తే టీడీపీకే కాకుండా జనసేనకు కూడా దెబ్బే అని చెప్పవచ్చు. ఏదిఏమైనా పక్కరాష్ట్రంలో ఆధిక్యత ప్రదర్శించాలని, దేశరాజకీయాలను శాసించాలని చంద్రబాబు ప్రయత్నించడం మొదలుకు చెడ్డ బేరంలా మారింది. ఆంధ్రా సెటిలర్ల స్థానాలు, హైటెక్ అభివృద్ధి చేసిన స్థానాలు టీఆర్ఎస్ ఖాతాలోకి కలిసిపోగా, చచ్చీ చెడీ.. ఖమ్మం జిల్లాలో రెండు స్థానాల్లో మాత్రం గెలిచారు. ఆ ఇద్దరు సంద్ర వెంకటవీరయ్య, మచ్చా నాగేశ్వరరావు తెరాసలో చేరడానికి సంసిద్ధమవడం చంద్రబాబుకు మరింత అవమానం.

గత ఎన్నికల్లో బాబుకు, మోడీకి వంతపాడి ప్రశ్నిస్తానని ప్రజలను మభ్యబెట్టి ఎన్నికలు ఆరునెలలు ఉండగా, అధికార పార్టీ మీదకంటే ప్రతిపక్షంపైనే ఎక్కువ విమర్శలు కురిపించే పవన్ భవితవ్యం ఎలా ఉంటుందో ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

ఎస్ఆర్ఎంలో 'స్మార్ట్ క్లాస్'

(మొదటిపేజీ తరువాయి)

యూనివర్సిటీ ప్రెసిడెంట్ సత్యనారాయణన్ విద్యార్థుల ప్రయోజనార్థం నూతనంగా ఏర్పాటు చేసిన జనరల్ స్టోర్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషెడ్ భరూచా, రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్, యూనివర్సిటీ డైరెక్టర్ మణివణన్, అడ్వైయిజర్ కిరుబానంద తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు పార్లమెంట్ సమన్వయకర్త కిలారి వెంకట రోశయ్య గారి ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గుంటూర్ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ చంద్రగిరి యేసురత్నం గారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేద మహిళలకు చీరలు, వయోవృద్ధులకు దుప్పట్లు పంచలు పంపిణీ చేసారు.

- కిరణ్ కుమార్, గుంటూరు

అనూహ్య హంతకుడికి ఉరి శిక్ష

రాజధాని వార్తలు, బందరు : మచిలీపట్నానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఎస్తేరు అనూహ్య(23) ముంబయిలో అత్యాచారం, దారుణ హత్యకుగురైన కేసులో నిందితుడు చంద్రభాన్ సనప్‌కు బాంబే హైకోర్టు మరణ శిక్షను ఖరారు చేసింది. అర్ధరాత్రి వేళ రైలు దిగిన ఆమెను లిఫ్ట్ ఇస్తానంటూ నమ్మబలికి దార్లో అత్యాచారానికి పాల్పడడమే కాకుండా తన దురాగతం బయటపడుతుందన్న ఉద్దేశంతో ఆమెను హతమార్చిన చంద్రభాన్‌కు ఉరే సరైనదని కోర్టు అభిప్రాయపడింది.

అనూహ్య

ఆ రోజు ఏం జరిగింది?

ముంబయి క్రైం బ్రాంచ్ పోలీసుల కేస్ రికార్డ్ ప్రకారం.. మచిలీపట్నానికి చెందిన ఎస్తేరు అనూహ్య ముంబయిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసేవారు. 2013 సంవత్సరాంతంలో క్రిస్మస్ సెలవులకు ఇంటికొచ్చిన ఆమె 2014 జనవరి 4 తిరిగి విజయవాడ నుంచి ముంబై వెళ్లారు.

ముంబయి లోకమాన్య తిలక్ టెర్మినల్‌లో ఆమె రైలు దిగేటప్పటికి అర్ధరాత్రయింది. తానుండే ప్రదేశానికి వెళ్లడానికి సరైన రవాణా సదుపాయం లేకపోవడంతో రైల్వే స్టేషన్ వద్దే వేచిచూస్తోంది. అప్పుడే ఓ వ్యక్తి టాక్సీవాలాగా పరిచయం చేసుకుని.. ఎక్కడికి వెళ్లాలంటూ ఆమెతో మాట కలిపి అంధేరీలోని ఆమె గది వద్ద దించుతానని చెప్పి ఒప్పించాడు. నమ్మి ఆయనతో వెళ్లడానికి అంగీకరించిన ఆమెను టాక్సీలో కాకుండా బైకుపై ఎక్కించుకుని వెళ్లి దార్లో అత్యాచారానికి ప్రయత్నించాడు. రూ.2 లక్షలు ఇస్తానని, తనని వదిలేయాలని అనూహ్య ప్రాధేయపడినా ఏమాత్రం కనికరించకుండా తీవ్రంగా కొట్టి బలత్కరించాడు.

భయం, బాధతో స్పృహతప్పిన అనూహ్య కోలుకుని మళ్లీ లేస్తే తాను చేసిన పని బయటపడుతుందన్న ఉద్దేశంతో అక్కడే చంపేశాడు. అనంతరం ఆమె ల్యాప్ టాప్, సెల్‌ఫోన్, లగేజీ తీసుకుని.. ఆమె మృతదేహాన్ని ముంబయి శివారుల్లో పడేసి తగలబెట్టేశాడు. జనవరి 4 అర్ధరాత్రి దాటాక ఈ దారుణం జరగగా 16న కాలిపోయిన ఆమె మృతదేహాన్ని స్థానికులు కొందరు చూశారు.



చంద్రభాన్

రైల్వే పోర్టర్ ఇచ్చిన క్లూతో..

విషయం పోలీసులకు చేరడంతో వారు విచారణ జరిపి మృతురాలిని అనూహ్యగా గుర్తించారు. అయితే, ఆమెను ఎవరు చంపారు? ఎందుకు చంపారన్న విషయం పోలీసులకు అర్థం కాలేదు. అనంతరం సీసీటీవీ కెమెరాల్లోని దృశ్యాలను పరిశీలించాక ఓ వ్యక్తితో కలసి ఆమె వెళ్లినట్లు గుర్తించారు. వాటి ఆధారంగా రైల్వే స్టేషన్లో అందరినీ విచారించగా ఓ పోర్టర్ అనూహ్యను తీసుకెళ్లిన వ్యక్తి చంద్రభాన్‌గా గుర్తించాడు. దుండగుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నించగా ఘటన జరిగిన మరునాటి నుంచి పరారీలో ఉన్నట్లు తేలింది. దీంతో ఆయనపై అనుమానం మరింత బలపడింది. చివరకు 2014 మార్చి 3న తన తల్లిదండ్రులను కలవడానికి వచ్చిన చంద్రభాన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసు విచారించిన ప్రత్యేక మహిళా కోర్టు 2015లోనే చంద్రభాన్‌కు మరణశిక్ష విధించింది. ఈ కేసు విచారించిన ప్రత్యేక మహిళా కోర్టు 2015లోనే చంద్రభాన్‌కు మరణశిక్ష విధించింది. అయితే, దానిపై హైకోర్టుకు వెళ్లాడాయన. అప్పటి నుంచి సాగిన విచారణలు ఏ ఏడాది నవంబరు నాటికి పూర్తయ్యాయి. పోలీసులు సమర్పించి సాక్ష్యాధారాలను పరిశీలించాక చంద్రభాన్‌కు ప్రత్యేక మహిళా కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థిస్తూ తీర్పు వెలువరించింది.

ఏ తల్లిదండ్రులకూ ఇలాంటి పరిస్థితి రాకూడదు

తీర్పుపై అనూహ్య తండ్రి సింగవరపు సురేంద్ర ప్రసాద్ స్పందిస్తూ న్యాయం దక్కింది. మా హృదయాల్లో బాధ ఉంది. నిందితులకు శిక్ష పడిందా లేదా అని తెలిసినవాళ్లంతా అడుగుతుండేవారు. ఈ రోజు కోర్టు తీర్పుతో మాకు న్యాయం దొరికిందని అందరికీ చెప్తాం" అన్నారు. "ఇలాంటి కష్టం ఇంకే తల్లిదండ్రులకూ రాకూడదు. అయితే, ఇలాంటి దారుణాలు చేసినవారెవ్వరూ చట్టం నుంచి తప్పించుకోలేరని మరోసారి రుజువవడం సంతోషంగా ఉంద"ని అనూహ్య తల్లి అన్నారు.

తీర్పు వెలువరిస్తున్న సమయంలో న్యాయమూర్తి డాంగ్రే "సమాజంపై నమ్మకం పోయేలా దారుణానికి పాల్పడిన నిందితుడికి మరణ శిక్షే సరైనది" అన్నారు. న్యాయమూర్తి మాట వినగానే చంద్రభాన్ పెద్ద పెట్టున ఏడ్చాడు. మరణ శిక్షపై సుప్రీంలో అప్పీల్ చేస్తామని చంద్రభాన్ తరపు న్యాయవాది నితిన్ ప్రధాన్ చెప్పారు.

తియ్యని మోసం!

- చదివిందొకటి.. వైద్యమొకటి!
- జిల్లా కేంద్రంలో డాక్టర్ సబిత వైద్య వ్యాపారం
- సైకియాట్రిస్ట్‌గా స్పెషలైజేషన్
- ధనార్జనే ధ్యేయంగా డయాబెటిక్ వైద్యం
- ఎంసీఐ నిబంధనలకు విరుద్ధం
- 14 ఏళ్లుగా కొనసాగుతున్న దందా

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఫెలోషిప్ కోర్సులు పరిగణనలోకి రావు. అలాంటి డిగ్రీలు చెల్లవు. నిబంధనలనుఅతిక్రమిస్తే సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకునే అధికారం ఆరోగ్య శాఖకు ఉంటుంది. కానీ ఎలాంటి నిబంధనలు పాటించకుండా కొందరు వైద్యులు ధనార్జనే ధ్యేయంగా ప్రజలను దోపిడీ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఆరోగ్యశాఖ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.

రాజధాని వార్తలు, అనంతపురం: ప్రజల అనారోగ్య సమస్యలను కొందరు వైద్యులు సొమ్ము చేసుకుంటున్నారు. తుమ్మినా.. దగ్గినా.. లేనిపోని పరీక్షలతో సగం చంపేస్తున్నారు. వచ్చిన రోగి ఆర్థిక స్థోమత తెలిసీ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. రోగం వచ్చినందుకు కాకుండా.. వైద్యం ఖర్చులకే జడవాల్సిన పరిస్థితి నెలకొంది. చదివిన చదువుతో సంబంధం లేకుండా రోగులకు చికిత్స చేస్తున్న ఓ వైద్యురాలి బాగోతం వైద్య వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది. డాక్టర్లను కనిపించే దేవుళ్లుగా పరిగణించే ప్రజలనే తమ దోపిడీకి పాలువుగా ఎంచుకోవడం విమర్శలకు తావిస్తోంది. నగరంలోని సాయినగర్ స్టేట్ బ్యాంకు ఎదురుగా డాక్టర్ సబిత డయాబెట్స్ సెంటర్ పేరిట క్లీనిక్ నిర్వహిస్తున్నారు. వాస్తవంగా ఆమె డయాబెటాలజిస్టు కాదు.. ఆమెనే కాదు, అసలు అలాంటి వైద్యులే లేకపోవడం గమనార్హం.

2004 నుంచీ మోసం

డాక్టర్ చిచిలి సబిత నగరంలో 2004 నుంచి డయాబెట్స్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు ఆరోగ్యశాఖ రికార్డుల్లో నమోదైంది. 1996లో మానసిక విభాగంలో ఆమె స్పెషలైజేషన్ చేశారు. 2008లో ఆస్ట్రేలియాకు చెందిన ద యూనివర్సిటీ ఆఫ్ న్యూకాస్టిల్‌లో డయాబెటిస్ కోర్సు చేసినట్లు రికార్డుల్లో చూపించారు. ఎంసీఐ నిబంధనల ప్రకారం ఫెలోషిప్‌లు, డిప్లమాలు పరిగణలోకి రావు. కానీ డాక్టర్ సబిత ఎండీ, డయాబెటాలజిస్టుగా ప్రిస్క్రిప్షన్‌లో చూపిస్తున్నారు. వాస్తవంగా ఎండీ సైకియాట్రిస్ట్ అని రాయాల్సి ఉంది. సైకియాట్రీ విభాగంలోనే సేవలందించాల్సి ఉన్నా.. సదరువైద్యురాలు డయాబెటాలజిస్టు అంటూ క్లీనిక్‌లు నిర్వహించడం వైద్య వర్గాలకే ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇది ముమ్మాటికీ ప్రజలను మోసగించడమే. ఇది తెలియని సామాన్య ప్రజానీకం ఆమెను చక్కెర వ్యాధి నిపుణులనుకుని రోజూ వేల సంఖ్యలో క్లీనిక్‌కు తరలి వస్తున్నారు.

అధికారులు ఏమిచేస్తున్నట్లు?

నగరం నడిబొడ్డున ఉండే సాయినగర్‌లో ఓ వైద్యురాలు గత 14 ఏళ్లుగా డయాబెటాలజిస్టు పేరుతో వైద్యం చేస్తున్నా ఆరోగ్యశాఖాధికారులు చోద్యం చూస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు తీసుకోకపోవడం సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ వచ్చిన తర్వాత కూడా అధికారులు మేలుకోలేదు. స్పెషలైజేషన్‌ను మార్చి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నా అధికారులు ఎలాంటి తనిఖీలు చేపట్టకపోవడం చూస్తే వీరి పనితీరు ఏస్థాయిలో ఉందో అర్థమవుతోంది.

ఫెలోషిప్స్‌కుఎంసీఐ అనుమతి లేదు

డయాబెటాలజిస్టుకు సంబంధించి ఎలాంటి స్పెషలైజేషన్లు లేవు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఫెలోషిప్‌లు పరిగణనలోకి రావు. ఎంసీఐ గుర్తింపు లేకుండా ఏ డిప్లమా, డిగ్రీ కానీ చెల్లదు. ఫెలోషిప్స్‌కు ఎంసీఐ అనుమతించదు. స్పెషలైజేషన్ చేసిన కోర్సులోనే వైద్యులు సేవలందించాలి. అలాకాకుండా ఇతరత్రా వైద్యం చేస్తే చర్యలు తప్పవు. డాక్టర్ సబితకు నోటీసులు ఇచ్చి విచారణ చేపడతాం.

- డాక్టర్ కేవీఎన్ఎస్అనిల్‌కుమార్, డీఎంహెచ్ఓ



DIABETS CENTRE
19/718, Sai Nagar IIrd Cross, Anantapur - 515 001 Ph: 274528
Dr. C. SABITHA M.B.B.S., M.D., (D. Diab)
Diabetalogist
: S.K. Baba Sab
Date : 13/12/18
men : Blood Ref. by : Dr. Sabitha. C
sting Blood Sugar :- 145
+ prandial Blood Sugar :- 207

డయాబెటాలజిస్టుగాచెప్పుకోకూడదుజి

స్పెషలైజేషన్ ఒక విభాగంలో చేసి మరో విభాగానికి సంబంధించిన వైద్యం చేయడానికి ఐఎంఏ పూర్తి వ్యతిరేకం. ఇప్పటికే ఐఎంఏ తరఫున ఫిజీషియన్లకు ఒక నివేదిక ఇవ్వాలని కోరాం. వాస్తవంగా ఎండోక్రైనాలజిస్టులను చక్కెర వ్యాధి నిపుణులుగా పరిగణించాలి. వారి తర్వాత ఫిజీషియన్లు చక్కెర వ్యాధితో బాధపడుతున్న వారికి వైద్యం అందించవచ్చు. కానీ డయాబెటాలజిస్టుగా చెలామణి కాకూడదు.

- డాక్టర్ మనోరంజన్ రెడ్డి,ఐఎంఏ కార్యదర్శి

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాన్నారు. దీన్ని గుర్తెరిగిన ప్రభుత్వం స్మార్ట్ సిటి మిషన్ పేరుతో పట్టణాలను పర్యావరణ హితంగా మార్చేందుకు నిర్ణయించిందన్నారు. వచ్చే ఐదేళ్లలో రూ. 8 వేల కోట్లతో రాష్ట్రంలోని విశాఖ, తిరుపతి, కాకినాడ, అమరావతి పట్టణాలను స్మార్ట్ సిటీలుగా మార్చుడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందనారు. కోటప్పకొండలో చేపట్టిన ప్రయోగాత్మక చెట్ట పెంపు కార్యక్రమం మంచి పలితాలను అందించిందన్నారు. ఎస్ఆస్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పీ.సత్యనారాయణన్ మాట్లాడుతూ, బ్యాటరీల తయారీలో పేరెన్నికగన్న అమరరాజా కంపెనీ సహకారంతో రెండో అంతర్జాతీయ సదస్సును ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లోని పరిశోధకులు, విద్యార్థులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ రూపాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీని ప్రతి ఒక్కరూ అంది యూనివర్సిటీ ప్రొ వీసీ డాక్టర్ డి. నారాయణరావు మాట్లాడుతూ, నవ్యాంధ్రలో ఏర్పాటు చేసిన తొలి యూనివర్సిటీ ఎస్ఆర్ఎంగా పేర్కొన్నారు. పరిశోధనలకు పెద్ద పీట వేస్తూ, శాస్త్ర సాంకేతిక రంగాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం పనిచేస్తుందన్నారు. త్వరలో ఏపీ వాతావరణ కేంద్రాన్ని వర్సిటీ ప్రాంగణంలో ప్రారంభిస్తున్నారు. అమరరాజా బ్యాటరీస్ కంపెనీ సహకారంతో ఎస్ఆర్ఎం-అమరరాజా లిథియం అయాన్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించనున్నామన్నారు.

డాక్టర్ గల్లా రామచంద్రనాయుడికి 'జీవిత సాఫల్య పురస్కారం'

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అమరరాజా గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ గల్లా రామచంద్రనాయుడికి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జీవి సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఇదే వేదికపై ఈ పురస్కారాన్ని అందజేసి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గల్లా రామచంద్ర వ్యక్తిత్వాన్ని తెలియజేసే సన్మాన పత్రాన్ని ప్రొ వీసీ డాక్టర్ నారాయణరావు చదివారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ గల్లా రామచంద్రనాయుడు యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రణాళిక బుక్‌లెట్‌ను శాసనసభాపతి డాక్టర్ కోడెల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జంషెడ్ భరూచా, రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బొబ్బా రాంబాయి, అమరరాజా గ్రూప్ డీజీఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో ఓట్లు తొలగించే ముఠా !

- సర్వే పేరుతో పీఎల్ పురంలో వైఎస్సార్ అభిమానుల వివరాల సేకరణ
- ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న పార్టీ నేతలు
- పోలీసులకు ఫిర్యాదు
- ఇది టీడీపీ వారి పనేనని ఆరోపణ

రాజధాని వార్తలు, నక్కపల్లి(పాయకరావుపేట): పాయకరావుపేట మండలం పీఎల్‌పురం గ్రామంలో సర్వే పేరుతో వైఎస్సార్‌సీపీ అభిమానుల నుంచి వివరాలు సేకరించి ఓట్లు తొలగించేందుకు కుట్ర పన్నుతున్న ముగ్గురి ముఠాను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన సందీప్ అనే యువకుడు పాయకరావుపేటకు చెందిన వరదా శ్రీను, వరదా సాంబ అనే వ్యక్తులతో కలసి పీఎల్‌పురంలో సర్వే చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ అభిమానుల ఇంటికి వెళ్లి మీ పేరేంటి, మీరు ఏ పార్టీకి చెందిన వారు, ఏ పత్రికలు చదువుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మీరు ఏ పార్టీకి ఓటు వేస్తారు, మీ ఓటరు ఐడి నంబరు ఎంత..? అంటూ ఆరా తీసి వారి వద్ద నున్న ట్యాబ్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో అనుమానం కలిగి న స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు రామక కృష్ణ, దివాణం వారిని పంచాయ తీ వద్ద నిలదీసి మండల స్థాయి నా యకులకు సమాచారం ఇచ్చారు. వారు గ్రామానికి వచ్చి చేరుకుని సర్వే చేస్తున్న ముగ్గురిని ఎక్కడ నుంచి వచ్చారు.. దేని కోసం సర్వే చేస్తున్నారు, మిమ్మల్ని ఎవరు పంపించారు, ఓట ర్ల వివరాలు ఎందుకు సేకరించాల్సి వచ్చిందని నిలదీశారు. తాము ఎన్‌టీవీ, ఎన్‌డీటీవీల నుంచి వచ్చామని ఏ పార్టీకి ఓటేస్తారనే దానిపై సర్వే చేస్తున్నామని వారు చెప్పారు. వారి వద్ద ఎటువంటి ఐడెంటిటీ కార్డులు లేకపోగా, ఫొటో లేకుండా ఉన్న రిపబ్లిక్ పాలసీ రీసెర్చ్ గ్రూపుకు చెందిన కార్డు ఒకటి చూపించారు. డబ్బులు ఇస్తామంటే ఇతని వెంట వచ్చామని మాకేమీ తెలియదంటూ వారిలో వరదా శ్రీను, వరదా సాంబ తెలిపారు. దీంతో అనుమానం కలిగిన చిక్కాల రామారావు తదితరులు వారు ముగ్గురిని స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. ఫిర్యాదు అందించారు. అనంతరం రామారావు, పట్టణ శాఖ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయి తదితరులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభిమానుల ఓట్లు తొలగించడం కోసమే తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటువంటి వ్యక్తులను పంపించి సర్వేలు చేయిస్తున్నారని ఆరోపించారు. పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద ఉన్న ట్యాబ్‌లో సమాచారాన్ని సీజ్ చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కదం తొక్కిన అగ్రిగోల్డ్ బాధితులు..

రాష్ట్రవ్యాప్త నిరసనలు

రాజధాని వార్తలు, అమరావతి : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవటంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఏళ్లు గడుస్తున్నా తమకు న్యాయం జరగటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అగ్రిగోల్డ్ బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారికి మద్దతుగా నిలిచాయి. బాధితులకు అండగా ఉంటూ రిలే నిరాహార దీక్షల్లో పాల్గొంటున్నాయి.

వైఎస్సార్ జిల్లా : ఏపీ ప్రభుత్వం తమకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ జిల్లా పోరుమామిళ్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అగ్రిగోల్డ్ ఏజెంట్లు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వీరికి వైఎస్సార్ సీపీ మద్దతుగా నిలిచింది. ప్రొద్దుటూరులో సైతం అగ్రిగోల్డ్ బాధితులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వారికి అండగా వైఎస్సార్ సీపీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

కర్నూలు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ విభాగం ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు సంఘీభావం తెలుపుతూ నంద్యాలలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అగ్రిగోల్డ్ బాధితులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలలో కర్ర హర్షవర్ధన్ రెడ్డి, గంగుల బిజేంద్ర రెడ్డి (నాని), మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మిగన్నూరు సోమప్ప కూడలిలో అగ్రిగోల్డ్ బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, రుద్రగౌడ్, జగన్‌మోహన్ రెడ్డిలు మద్దతుగా నిలిచారు.

ప్రకాశం : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవటంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఒంగోలు ఎమ్మార్వో కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ అగ్రిగోల్డ్ బాసట కమిటీ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితులు భారీగా పాల్గొన్నారు.

విజయనగరం : చీపురుపల్లి నియోజకవర్గం గుర్ల మండలంలో అగ్రిగోల్డ్ బాధితులకు మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వీరికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. అగ్రిగోల్డ్ సంస్థ బారిన పడి తీవ్రంగా నష్టపోయిన బాధితులకు న్యాయం జరపాలన్న డిమాండ్‌తో కురుపాం నియోజకవర్గ కేంద్రంలో అరకు పార్లమెంటరీ అధ్యక్షుడు పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో రెండు రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ప్రథమ మహిళా ఐఏఎస్ అన్నా రాజం ..

మొదటి మహిళా ఐపీఎస్ అధికారి ఎవరు అని అడగంగానే .. కిరణ్‌బేడీ అని రక్కున చెప్పేస్తారు. మొదటి మహిళా ఐఏఎస్ అధికారి అంటే చెప్పగలరా ? .. అన్నారాజం మల్హోత్రా ..ఎందుకో ఆమె అంత ప్రాచుర్యం పొందలేదు. కేవలం పురుషులకే పరిమితమైన ఐఏఎస్‌లో ఆమె ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. సివిల్ సర్వీసులెందుకు ? ఏ విదేశీ వ్యవహారాల శాఖకో, మరోదానికో వెళ్లవచ్చుకదా అని ఐఏఎస్‌కు ఎంపికైనా ఆమెను ఇంటర్వ్యూ అధికారులు నిరుత్సాహపరిచారు. అయినా ఆత్మస్థైర్యంతో ఆమె ముందడుగు వేసి మహిళలు ఎందులోనూ తీసిపోరని నిరూపించారు.

సివిల్ సర్వీసులో ఎంపికైన ప్రప్రథమ మహిళ అన్నారాజం మల్హోత్రా. కేరళలోని నిరనం, అలెప్పీ లో 1927 జూలై 17న ఒట్టావెల్లి ఓ.ఎ.జార్జి, అన్నాపౌలి దంపతులకు ఆమె జన్మించారు. మలయాళం రచయిత "పాలియో పాల్" కు మనుమరాలు కూడా. ఆమె కాలికట్‌లో ప్రాథమిక విద్య పూర్తిచేసి, ప్రావిడెన్స్ మహిళా కళాశాలలో ఇంటర్మీడియట్, కాలికట్‌లోని మలబార్ క్రిస్టియన్ కళాశాలలో బీఏను పూర్తిచేశారు. 1949లో మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. 1950లో సివిల్ సర్వీసు పరీక్షలు ఉత్తీర్ణురాలయింది. 1951లో సివిల్స్‌కు ఎంపికైన ఆమెకు, ఆరంభంలోనే అవమానాలు ఎదురయ్యాయి.

మగవారిలా అన్ని సందర్భాల్లో మహిళలు కఠినంగా వ్యవహరించలేరని, విధులు నిర్వర్తించలేరనీ పోస్టింగ్ ఇచ్చేందుకు అధికారులు నిరాకరించారు. అన్నా పోరాటంతో రెండేళ్లపాటు పెళ్లిచేసుకోకూడదన్న షరతుతో ఆమెకు పోస్టింగ్ ఇచ్చారు.

ఆతర్వాత ఆ నిబంధనను రద్దు చేశారు. మద్రాసు తొలి ముఖ్యమంత్రి సి. రాజగోపాలాచారి కూడా తన పేషీలో ఆమెకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదట. దీనిపై న్యాయపోరాటం చేసిన ఆమె, చివరకు అనుకున్నది సాధించింది. గుర్రపు స్వారీ, షూటింగ్‌లోనూ అన్నా శిక్షణ పొందింది. మొదటిసారి హొసూరు సబ్ కలెక్టర్‌గా చేసింది. ఏడుగురు ముఖ్యమంత్రుల వద్ద ఆమె అధికారిగా పనిచేశారు. ఆమె బ్యాచ్‌మేట్, ప్రేమికుడు అయిన ఆర్.ఎన్.మల్హోత్రా ఆమె పెళ్లి చేసుకున్నారు. 1985 నుంచి 1990 వరకు ఆయన ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశారు. ఆమె హొసూరు సబ్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో ఓ గ్రామంలోకి ప్రవేశించి బీభత్సం సృష్టిస్తోన్న ఆరు ఏనుగులపై కాల్పులకు ఆదేశాలివ్వాలని పై అధికారుల నుంచి ఒత్తిడి వచ్చినా ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొన్నది. గజరాజులను సురక్షితంగా అడవికి వెళ్లేలా చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

1982 ఢిల్లీలో జరిగిన ఏషియన్ గేమ్స్ ప్రాజెక్టుకు ఇంచార్జ్‌గా చేసి ఇందిరాగాంధీ అభిమానాన్ని సంపాదించుకున్నారు. ముంబైలో జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ (జేఎన్‌పీటీ)ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర వహించడంతోపాటు, ఆ ట్రస్ట్‌కు ఆమె చైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరించారు. కేంద్ర హోంశాఖలోనూ కీలక పదవులు నిర్వహించిన ఆమె కేంద్ర ప్రభుత్వంలో సెక్రటేరియల్ ఉద్యోగాన్ని నిర్వహించిన మొదటి మలయాళీ మహిళగా గుర్తింపు పొందారు. స్వాతంత్ర్య భారతావనిలో మొదటి ఐఏఎస్‌గా అసమాన సేవలు అందించిన అన్నారాజంకు భారత ప్రభుత్వం 1989లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. అత్యంత ప్రతిభాపాటవాలతో వృత్తిలో ఏర్పడ్డ అడ్డంకులను సమర్థవంతంగా ఎదుర్కొని, తర్వాతి తరానికి బాటలు వేసిన అన్నారాజం మల్హోత్రా ఈ ఏడాది సెప్టెంబరు 17న తన 92వ ఏట కన్నుమూశారు.

కాలమ్

ఒవైసీ కూతురు పెళ్లి

రాజధాని వార్తలు, హైదరాబాద్ : పాతబస్తీలో సంప్రదాయ ముస్లిం నవాబ్ కుటుంబాల మధ్య బంధం బలపడుతోంది. రెండు పెద్ద ఫ్యామిలీలు వియ్యం అందుకోబోతున్నాయి. ఈనెల 28న ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూతురు.. బడా పారిశ్రామిక వేత్త నవాబ్ షా ఆలంఖాన్ మనవడు బర్కత్ ఆలంఖాన్‌ల పెళ్లికి ఇరు కుటుంబాలు నిశ్చయించాయి.

మజ్లిస్ అధినేత హైదరాబాద్ ఎంపీ ఓవైసీది రాజకీయ కుటుంబం. తండ్రి సలాఉద్దీన్ రాజకీయంగా మొదటి నుంచి ఉండి ప్రజల మెప్పు పొందిన వ్యక్తి. ఇక ఆలంఖాన్ ది వ్యాపార కుటుంబం. ఈయనకు దక్కన్ సిగరేట్ ఫ్యాక్టరీతోపాటు అన్వరులూమ్ కళాశాలలతో సహా పలు విద్యాసంస్థలున్నాయి. ఈ రెండు పెద్ద కుటుంబాలు వివాహంతో ఒక్కటి కావడంతో హైదరాబాద్ పాతబస్తీలో సందడి వాతావరణం నెలకొంది. తాజాగా ఓవైసీ ఆలంఖాన్ పెళ్లికొడుకు బర్కత్ లు ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి ఈ వివాహానికి రావాలని ఆహ్వానించారు. ఓవైసీ దగ్గరి వ్యక్తి కావడంతో కేసీఆర్ హాజరయ్యే అవకాశాలున్నాయి.

రాజకీయంగా ప్రధాన్యత కల్పిస్తారా?

రాజధాని వార్తలు, అమరావతి : ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన దూదేకులకు రాజకీయంగా ప్రధాన్యత కల్పించాలని ఏపి మైనారిటీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. దూదేకుల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తోందని ఫరూక్ తెలిపారు. రాజధాని అమరావతిలోని మందడం గ్రామంలో ఏపి దూదేకుల పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యాలయాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ దూదేకుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల జనాభ ఉన్న దూదేకులను అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా ఉపయోగించుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం దూదేకుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాజకీయ ప్రధాన్యతనిస్తామని హామీ ఇచ్చారు. ముస్లి దూదేకుల పొలిటికల్ జెఏసి ఏర్పడటం శుభ పరిణామం అని ... అన్ని దూదేకుల సంఘాలు పొలిటికల్ జెఏసి గొడుగు క్రిందకు వచ్చి పనిచేయాలని సూచించారు. అప్పుడే దూదేకుల బలం రాజకీయ పార్టీలకు తెలుస్తుందన్నారు. దూదేకుల పొలిటికల్ జెఏపి రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి ని మంత్రి ఫరూక్ అభినందించారు. దస్తగిరి మంచి ఆశయాలతో మందుకు వెడుతున్నాడని తమ సహకారం కూడా ఆయనకు ఉంటుందన్నారు. వైసిపి నాయకుల తేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటిదాకా దూదేకులను ఓటు బ్యాంక్ గానే చూశారని ఆ పరిస్థితి పోవాలన్నారు. దూదేకుల సమస్యను తమ నాయకులు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెడతామన్నారు. వైసిపి మ్యానిఫెస్టోలో దూదేకులకు ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పాలనలో దూదేకులకు ఏమాత్రం న్యాయం జరగలేదని ఆరోపించారు. దూదేకుల పొలిటికల్ జెఏసి పోరాటాలకు వైసిపి సహకారం ఉంటుందన్నారు. హాజరైన దూదేకుల ఫెడరేషన్ చైర్మన్ బాబాన్,గుంటూరు జిల్లా వైస్సీ పార్లమెంట్ అధ్యక్షుడు లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే ముస్తఫా,తాడికొండ వైసిపి తాడికొండ సమన్వకర్త శ్రీదేవి,నూర్భాష మైనార్టీ సంక్షేమ వర్కింక్ ప్రెసిడెంట్ దత్తేశ్వర్, వైసిపి డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు మెహెబూబ్,ఎపిజెఏఫ్ అధ్యక్షులు కృష్ణ ఆంజనేయులు,

నాగార్జున యూనివర్సిటీలో జరిగిన జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న గుంటూరు ఈస్ట్ ఎం ఎల్ ఏ ముస్తఫా.

- కిరణ్ కుమార్ గుంటూరు

రాహుల్‌కు చంద్రబాబు షాక్

రాజధాని వార్తలు, విశాఖపట్నం: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఝలక్ ఇచ్చారు. రాహుల్‌ను ప్రధాని చేయాలన్నది తన విధానం కాదని వెల్లడించారు. విశాఖపట్నంలో జరుగుతున్న 'ఇండియా టుడే' కాన్‌క్లేవ్ సౌత్ 2018లో ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష కూటమి తరపున ప్రధాని అభ్యర్థిగా ఇప్పటివరకు ఎవరిని ప్రకటించలేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రధాని అభ్యర్థిని నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కూటమి తరపున రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా డిసెంబర్ 16న డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ.. అది డీఎంకే పార్టీ విధానమని తెలిపారు.

ప్రోటోకాల్ రగడ

- వివక్ష చూపుతున్నారని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆగ్రహం
- వీసీ దామోదర్‌నాయుడుతో వాగ్వివాదం
- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జోక్యంతో సద్దుమణిగిన వివాదం

రాజధాని వార్తలు, గుంటూరు రూరల్: తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం పరిధిలోని వర్శిటీ కార్యక్రమాల్లో తనకు కనీసం ఆహ్వానం లేకుండా, సమాచారం కూడా ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాల్లో తన పేరును సైతం ఏర్పాటు చేయడంలేదని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. లాంఫాం వ్యవసాయ పరిశోధనా స్థానంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన విత్తన శుద్ధి గిడ్డంగి ప్రారంభోత్సవం, శాటిలైట్ పరిశోధనా స్థానం శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం తనకు ఎందుకు ఇవ్వలేదని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ వర్శిటీ వీసీ డాక్టర్ దామోదర్‌నాయుడుతో వాగ్వి వాదానికి దిగారు. తనకేమీ సంబంధంలేదని, జిల్లా కలెక్టర్ ప్రోటోకాల్ ప్రకారమే అందరికీ సమాచారం ఇచ్చామని, అదేవిధంగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేశామని వీసీ చెప్పారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది.

మంత్రి సోమిరెడ్డి కల్పించుకుని ఇరువురికి సర్ధి చెప్పాడు. దీంతో వివాదం సద్దు మణిగింది. రైతులకు అధునాతన పద్ధతుల ద్వారా వ్యవసాయంలో నైపుణ్యతలు పెంపొందించేందుకు ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలు ఎల్లప్పుడూ కృషి చేస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. లాంఫాం వ్యవసాయ పరిశోధనా స్థానంలోని వర్శిటీ ప్రాంగణంలో నూతన పరిశోధనా భవనం సముదాయానికి శంకుస్థాపన, విత్తన శుద్ధి గిడ్డంగి ప్రారంభోత్సవం శుక్రవారం జరిగాయి. మంత్రి మాట్లాడుతూ రూ. 50 లక్షలతో అధునాతన పద్ధతిలో విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా గంటకు రెండు టన్నుల వరకు విత్తనాలు, అపరాలు శుద్ధి చేయవచ్చని చెప్పారు. డిజిటలైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ సెంటర్‌ను రూ. 64 లక్షలతో ఏర్పాటు చేస్తున్నామని, అగ్రికల్చర్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్‌ను రూ. కోటి ఐదు లక్షలతో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వర్శిటీ వీసీ డాక్టర్ వి. దామోదర్‌నాయుడు, వర్శిటీ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

రజనీకాంత్ టీవీ ఛానెల్స్



రాజధాని వార్తలు, తమిళనాడు : తమిళనాడులో ప్రతి రాజకీయ పార్టీ తమకంటూ ఒక టీవీ చానల్ ను పెట్టుకోవడం పరిపాటి. సన్ నెట్ వర్క్ కరుణానిధికి అండగా నిలవగా, జయలలితకు జయ నెట్ వర్క్ మద్దతుగా నిలిచింది. మొదట ఒక చానల్ తో మొదలై.. జయ నెట్ వర్క్ లో కూడా పలు చానళ్లు రంగంలోకి దిగాయి. ఆ తర్వాత కరుణానిధికి మారన్ సోదరుల మీద కోపం వచ్చినప్పుడు కలైనార్ స్టార్ట్ అయ్యింది. ఆ నెట్ వర్క్ లోనూ ఇప్పుడు పలు చానళ్లున్నాయి.

భారీ పెట్టుబడులతో కలైనార్ మొదలైన తర్వాత అది అనేక వివాదాలకు కేంద్ర బిందువు అయ్యింది. ఇక జయ, కరుణ మాత్రమే కాదు.. మిగతా పార్టీలకు కూడా సొంత చానళ్లున్నాయి. విజయ్ కాంత్ పార్టీ కాస్త పుంజుకున్న దశలో కెప్టెన్ టీవీ రంగంలోకి దిగింది. ఈ పరంపరలో ఇప్పుడు రజనీకాంత్ కూడా సొంత టీవీ చానల్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నాడట. ఈ మేరకు రజనీకాంత్ అనుచరగణం టీవీ చానల్ కు సంబంధించి పేర్లను, లోగోలను రెడీ చేసిందని సమాచారం. సూపర్ స్టార్ టీవీ, రజనీ టీవీ, తలైవర్ టీవీ.. పేర్ల మీద అనుమతుల కోసం ప్రయత్నాలు ఆరంభించినట్టుగా సమాచారం. వీటిల్లో ఏది ఓకే అయితే ఆ పేరుతో చానల్ ప్రారంభం అవుతుందని తెలుస్తోంది. లోగోలో రజనీకాంత్ ఫొటో ఉండేలా చూసుకుంటున్నారని సమాచారం. మొత్తానికి రాజకీయాల్లో యాక్టివ్ కావాలని అనుకుంటూ రజనీకాంత్ ముందుగానే తనకంటూ ఒక చానల్ ను ఏర్పాటు చేసుకుంటున్నారు.

రాజధాని క్లాసిఫైడ్స్

నివాస ప్లాట్లు

రాయపూడి
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్
ఫోన్ 9502424704, 08645 244992
సబ్ - రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

వెలగపూడి
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

షాప్స్

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
విజయలక్ష్మి జనరల్ స్టోర్స్
మీకు కావలసిన నాణ్యమైన నిత్యావసర వస్తువులు
ఫోన్ : 94414 11432

హస్పటల్స్

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ
ఫోన్ :0863 2343000

వాణిజ్య ప్లాట్లు

నవులూరు
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

ఐనవోలు
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 7680994755

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

రాజధాని వార్తలు, అమరావతి : ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు ఎల్. ఈ. ఎమ్ స్కూల్ గ్రౌండ్స్ నందు ఐక్య క్రిస్మస్ వేడుకలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఎం.పి గళ్ళ జయదేవ్ మంత్రులు నక్క ఆనంద్ బాబు, జవహర్,ప్రత్తిపాటి పుల్లారావు, గంజి చిరంజీవి, మద్దాలి గిరిధర్ వీరితో పాటు పోస్టర్స్ హాజరయ్యారు. ముఖ్యమైన హామీలు దళిత క్రైస్తవులకు ఏస్సీ హోదా కోసం టీడిపి కృషి చేస్తుందని దాని కోసం కావాల్సిన చర్యలు మరియు కేంద్రం సాయం చేసేవరకు అండగా ఉంటామని చెప్పారు. కుట్టు మిషన్ల పంపిణీ, చర్చి మరమ్మతులు, క్రిస్మస్ కానుకలు ఇలా ఇప్పటికే 250 కోట్లు ఖర్చు పెట్టినట్టు వెల్లడించారు. 10 కోట్లతో గుంటూరు నగరమందు చర్చి నిర్మాణానికి నిధులు ఇచ్చామని ఐతే ఇంకా 6 కోట్లు కావాలన్నారు వాటిని కూడా ఇస్తున్నామని ప్రకటించారు. జెరూసలేం యాత్రకు ఇప్పటికే 7 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాం అని వెల్లడించారు క్రైస్తవ విద్య సంస్థలలో ఎయిడెడ్ పోస్టులకు భర్తీకి ఆదేశం. మత పెద్దలు కోరినట్టు డిసెంబర్ 24వ తేదీ సెలవు ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటా అని చెప్పారు. ఏసు గురించి. లోక రక్షకుడిగా దేవుడు పంపిన పర్వదినమే క్రిస్మస్. ప్రేమ,దయ, క్షమ అని మహోన్నతమైన వాని ఏసు క్రీస్తు చాటి చెప్పారు. మనమందరం ఆంగ్లం మాట్లాడుతున్నాం అంటే అది క్రైస్తవ మిషనరీల చలువే అని పేర్కొన్నారు.

ఎన్నికల బరిలో జనసేన

(మొదటిపేజీ తరువాయి)

సాగుతు న్నాయి. ఇప్పటికే గోదావరి జిల్లాల్లో పార్టీలో చేరికలు మొదలయ్యాయి. గుంటూరు జిల్లా నేతలు పార్టీలో చేరారు. అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన పవన్..ఏపి రాజధాని అమరావతి కేంద్రంగా పవన్ తన రాజకీయాలు నడపాలని నిర్ణయిస్తూ.. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని పవన్ నిర్ణయించారు. ఫిబ్రవరి చివర్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో..ఇక పార్టీలో చేరేవారిని అమరావతిలోని పార్టీ కార్యాలయం వేదికగా పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అన్ని జిల్లాల్లోనూ పర్యటనలకు వీలుగా కార్యా చరణ ఖరారు చేస్తున్నారు. అమరావతి వేదికగా టిడిపి తమ వ్యూహాలు అమలు చేస్తుండగా.. వైసిపి సైతం కొంత కాలంగా అక్కడి నుండే తమ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. తాజాగా, జనసేన సైతం అమరావతినే వేదికగా ఖరారు చేసుకోవటంత తో ఇక ఏపిలో ఎన్నికల వాతావరణం జనవరి నుండే వేడెక్కనుంది.

న్యాయమూర్తులకు, ఏఐఎస్‌లకు ఇళ్ల స్థలాలు

- సీఆర్‌డీఏ పరిధిలో 238 ఎకరాల కేటాయింపు
- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో నిర్ణయం

రాజధాని వార్తలు అమరావతి : అఖిల భారత సరీసు (ఏఐఎస్)అధికారులు హైకోర్టు న్యాయమూర్తులు, ఏపీ సచివాలయ పరిధిలోని ప్రభుత్వశాఖల విభాగాధిపతులు (హెచ్‌వోడీ), ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కోసం సీఆర్‌డీఏలో అభివృద్ధి చేసిన లేఅవుట్లలో 238 ఎకరాలను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు అధ్యక్షతను సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో మంత్రివర్గ ఉపసంఘం ఈ మేరకు నిర్ణయించింది.

సమావేశానంతరం పురపాలక, పట్టణాభిశాఖ మంత్రి నారాయణ విలేకరులతో మాట్లాడారు. ఈషా ఫౌండేషన్‌కు ఎకరా రూ.10 లక్షల ధరలు పదెకరాలు,చంద్ర రాజేశ్వరరావు ఫౌడేషన్‌కు మూడెకరాలు కేటాయించాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాల నిర్వాకంతో అప్పులపాలైన విజయవాడ నగరపాలక సంస్థ కోసం ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 75 కోట్లు కేటాయించామని, హడ్కో నుంచి రూ. 100 కోట్ల రుణం ఇప్పించినట్లు చెప్పారు. విజయవాడ, విశాఖపట్నం నగరపాలక సంస్థల ఉద్యోగులకు వేతనాలు, విశ్రాంతి ఉద్యోగులకు పింఛన్లు 010 ఖాతా నుంచి చెల్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఆడిట్ రిపోర్టులు పరిశీలించాక నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. వచ్చే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు టెండర్లు ఖరారయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. విజయవాడలో మెట్రో రైలుపై విభజన చట్టం ప్రకారం సహకరించాల్సిన కేంద్రం లేనిపోని అడ్డంకులు సృష్టిస్తున్నట్లు మంత్రి ఆరోపిచారు.

శ్వేతసౌధంలో క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్‌ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఎక్కువ పండగలు ఉండవు కాబట్టి క్రిస్మస్, న్యూఇయర్, ఈస్టర్‌ను ఆయా దేశాల ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. క్రిస్మస్ కోసం 30 రోజుల ముందునుంచే ఏర్పాట్లు చేసుకుంటారు. యూరప్ దేశాల్లో కొందరు ఈ హాలిడేస్‌లోనే పర్యాటక యాత్రలు జరుపుతారు. ఒకప్పుడంటే హైదరాబాద్‌లో బంధువులు ఉంటేనే గొప్పగా ఉండేది. అయితే ఇప్పుడు ఇంటికి ఒకరైనా విదేశాల్లో ఉండటం సామాన్యమైపోయింది. అందునా అమెరికాలో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది కాబట్టి అక్కడి క్రిస్మస్ గురించి తెలుసుకుందాం..

క్రిస్మస్ కోసం వైట్‌హౌస్‌ను డెకరేట్ చేస్తున్న దృశ్యం

వైట్‌హౌస్ వద్ద క్రిస్మస్ ట్రీ

వైట్‌హౌస్‌లో ఎర్రటి క్రిస్మస్ చెట్లు

క్రిస్మస్ సందర్భంగా 132 గదులున్న అమెరికా అధ్యక్షుడి శ్వేత భవనాన్ని క్రిస్మస్ ట్రీలతో అందంగా అలంకరించారు. అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ ఆదేశాలతో ఈ ఏడాది ఎరుపురంగు క్రిస్మస్ ట్రీలతో ప్రత్యేకంగా రూపొందించారు. త్యాగానికి గుర్తుగా ఎరుపురంగు ట్రీలను పెట్టినట్లు వైట్ హౌస్ వెల్లడించింది. అనేక మంది దేశభక్తుల త్యాగాలతో అమెరికా అభివృద్ధి చెందిందనేదానికి సాదృశ్యంగా వీటిని నెలకొల్పారు. అమెరికా ప్రజల ఆకాంక్షల మేరకు ఈ ఏడాది క్రిస్మస్ అలంకరణ చేపట్టామని,వారికి స్ఫూర్తిని అందించేందుకు ఎల్లప్పుడూ అధ్యక్ష భవనం కృషి చేస్తుందని మెలానియా ట్రంప్ వెల్లడించారు. దేశ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తన క్రిస్మస్ సందేశంలో పేర్కొన్నారు. అధికారిక శ్వేతసౌధంలో 18 అడుగుల ఎత్తయిన క్రిస్మస్ ట్రీని ఉంచారు. దీనిని అలంకరించేందుకు బంగారపు రంగుతో ఎంబ్రాయిడరీ చేసిన 500 అడుగుల వంగపండు రంగు రిబ్బన్‌ను ఉపయోగించారు. శ్వేతసౌధంలోని నీలంరంగు గదిలో దీనిని నవంబరు 26న ఏర్పాటు చేశారు.

వైట్‌హవుస్‌లో మొత్తం 53 క్రిస్మస్ చెట్లను 71 క్రిస్మస్ రీత్ (వలయాకార పుష్పగుచ్చాలు) 18 వేల లైట్లు, 12 వేల అలంకరణ సామాగ్రితోపాటు వేలాది అడుగుల రిబ్బన్లు, పూలదండలతో అలంకరించారని మీడియా తెలిపింది. వైట్ హౌస్ వంటగది కూడా రద్దీగా మారింది. సందర్శకుల కోసం సుమారు 31 వేల కుకీస్‌ను తయారు చేశారు. ఇందుకోసం అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని 29 రాష్ట్రాల నుంచి 150 మంది వాలెంటీర్లు పాల్గొని 1,600 గంటలపాటు వారాంతపు సెలవుల్లో పనిచేశారు.

'మెర్రీక్రిస్మస్ అండ్ ఎ హ్యాపీ న్యూఇయర్ ' అని అమెరికా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన భార్య మెలానియా ట్రంప్, కుమారుడు బారన్ ట్రంప్ సంతకాలు చేసిన గ్రీటింగ్ కార్డును ప్రదర్శనకు ఉంచారు. మీ కుటుంబంలో క్రిస్మస్ ఆనందాలు ఈ సమయంలో ప్రతిధ్వనించాలని ఆకాంక్షిస్తున్నామంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా కుటుంబం ఏటా దేశ ప్రజలకు శుభాకాంక్షలు వెల్లడించే వారు. దాని ప్రాతిపదికనే ట్రంప్ కుటుంబం వారి సంతకాలతో గ్రీటింగ్ కార్డు ఉంచారు. క్రిస్మస్‌కోసం అలంకరించిన వైట్ హౌస్‌ను ప్రజల సందర్శనం కోసం తెరచి ఉంచుతారు. ప్రవేశం ఉచితం. అయితే ఇందుకోసం మూడు నెలల నుంచి కనీసం 21 రోజుల ముందుగానే ప్రవేశ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇక్కడి అలంకరణలను ముట్టుకోకుండా,మొక్కలను గిచ్చకుండా ఉండటానికి శ్వేతసౌధ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రిస్మస్ సందర్భంగా ఇప్పటివరకు సుమారు 30 వేలమందికి పైగా వైట్ హౌస్‌ను సందర్శించారు.

– బోస్

అంతర్జాతీయ స్థాయిలో ఉచిత శిక్షణ

రాజధాని వార్తలు, అమరావతి : ఏపీ ఎన్నార్టీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో విదేశీ అనుభవం కలిగిన శిక్షకులతో ఉపాధి కల్పనే ధ్యేయంగా వినూత్న శిక్షణ ఇస్తున్నట్లు ఏపీ ఎన్నార్టీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు.

33 రకాల వస్తువులపై జీఎస్టీ తగ్గింపు!

జీఎస్టీ మండలి కీలక నిర్ణయాలు



దిల్లీ: వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)లను మరింత సులభతరం చేస్తామని ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ సంకేతాలు ఇచ్చిన వేళ జీఎస్టీ మండలి ఆ దిశగా చర్యలు ప్రారంభించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ నేత్రృత్వంలో దిల్లీలో భేటీ అయిన జీఎస్టీ మండలి 33 వస్తువులపై పన్ను తగ్గించాలని నిర్ణయించింది. 7 వస్తువులపై పన్నులను 28 నుంచి 18శాతానికి తగ్గించాలని నిర్ణయించిన జీఎస్టీ మండలి మరో 26 వస్తువులపై 18నుంచి 12 శాతం, 5శాతానికి తగ్గించాలని నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఫిట్‌మెంట్ కమిటీ భేటీ అయి మిగిలిన వస్తువులపై పన్ను తగ్గింపు నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటివరకు పన్ను తగ్గింపులోకి రాకుండా 28శాతం పన్ను పరిధిలో ఉన్నవస్తువులపై సమీక్షించి జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకోనుంది. ప్రస్తుతం జీఎస్టీ మండలి భేటీ దిల్లీలో కొనసాగుతోంది.

రొమ్ము క్యాన్సర్‌ను జయించిన ధీశాలి

ఉషారాణి నిమ్మగడ్డ

ఉషారాణి (వెనిగెళ్ళ) నిమ్మగడ్డ 1942, మార్చి 3న ఆంధ్రప్రదేశ్‌లోని ఇందుపల్లి అనే చిన్న గ్రామంలో అంజయ్య, సీతామహాలక్ష్మి దంపతులకు జన్మించారు. ముగ్గురు సంతానంలో ఆమె చిన్నవారు. ఆమెకు సోదరి ఇందిర (నర్సింహారావు పోతినేని) సోదరుడు రామచంద్రరావు (విద్య) ఉన్నారు.

గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఉషారాణి విద్యనభ్యసించారు. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీలో వైద్య విద్య పూర్తి చేశారు. చదువుల్లో రాణిస్తూనే, మెడికల్ కాలేజీలో గోల్డ్‌మెడల్ సాధించడంతో పాటు అనేక క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనేవారు. 1964లో ఆమె తనకు అత్యంత ప్రియతముడైన డాక్టర్ ఉపేంద్రనాథ్ నిమ్మగడ్డను ఇందుపల్లిలో వివాహమాడారు. 1966లో వారికి కుమార్తె మాధవి జన్మించారు. 1967లో అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రంలో తమ రెసిడెన్సీ విద్యాభ్యాసాలను ప్రారంభించడం ద్వారా సుదీర్ఘ జీవన యాత్రకు శ్రీకారం చుట్టారు. 1971లో శ్రీమతి ఉష, ఉపేంద్రనాథ్ దంపతులకు కుమారుడు శ్రీధర్ జన్మించారు. అడ్వకేట్ ఇల్లివాయిస్ మేసోనిక్ మెడికల్ సెంటర్‌లో ఉష తన రెసిడెన్సీని పూర్తిచేశారు. అక్కడే ఆమె అమెరికాలో తన మొదటి వైద్య వృత్తిని కొనసాగించారు.

యూనివర్సిటీ ఆఫ్ ఇల్లివాయిస్‌లో ఆనస్థీషియాలజీ విభాగం క్లినికల్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా అలాగే అడ్వకేట్ ఇల్లినాయిస్ మేసోనిక్ మెడికల్ సెంటర్‌లో టిచింగ్ అనస్థీషియాలజిస్ట్‌గా బోధనా రంగంలో సేవలందించారు. అనస్థీషియాలజిస్ట్‌గా పేరు ప్రఖ్యాతలతో పాటు విశేష గౌరవ మన్ననలను ఉష చూరగొన్నారు. ఈ రంగంలో అనేక పత్రాలను, అధ్యయనాలను ఆమె వివరించారు. 2005-2006 సంవత్సరంలో ఇల్లినాయిస్ సోసైటీ ఆఫ్ అనస్థీషియాలజిస్ట్స్ అధ్యక్షురాలిగా, 2010లో ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఛారిటబుల్ ఫౌండేషన్ (ఐఏయంఎ-సీఎఫ్) ఛైర్‌పర్సన్‌గా సేవలందించారు. ఐఏయంఎ-సీఎఫ్‌ను అందించిన సేవలకు గాను 2010లో చికాగో నగర మేయర్ రిచర్డ్ ఎం.డెలే శ్రీమతి ఉషను ఫౌండేషన్ అవార్డుతో సత్కరించారు.

ది ఇల్లినాయిస్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలసిస్ట్స్ 2011లో ఆమెకు విశిష్టసేవా పురస్కారాన్ని బహుకరించింది. అదే ఏడాది కుక్ కౌంటీ క్లర్క్ ఆఫీస్ అడ్వయిజరీ కమిటీ శ్రీమతి ఉషను విశిష్ట మహిళగా గుర్తించింది. 2017లో అడ్వొకేట్ ఇల్లినాయిస్ మేసోనిక్ హాస్పిటల్‌లో "ఉషారాణి నిమ్మగడ్డ ఎండి సియ్యులేషన్ సెంటర్"ను ప్రారంభించారు. అనస్థీషియా, మరియు సర్జరీ విభాగాల్లో పరిశోధనలను ప్రోత్సహించేందుకు ఉష, ఉపేంద్రనాథ్ గార్లు ఎండోమెంట్ నిధులను సమకూర్చారు. ఉష ఎన్నో దాతృత్వ కార్యక్రమాలను ఉదారంగా తోడ్పాటునందించేవారు.అందుకు పలు విధాల శాయ శక్తులా సహాయ సహకారాలు అందించారు. చికాగోలో ఏటా దాదాపు 3,000 మందికి పైగా పేషెంట్స్‌కు చికిత్సనందించే ఉచిత క్లినిక్ కోసం ఓ భవనాన్ని ఆమె విరాళంగా అందించారు. ఆ భవన నిర్వహణ కోసం ఉష, ఉపేంద్రనాథ్ దంపతులు 7,50,000 డాలర్ల ఎండోమెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. గ్రేటర్ చికాగో హిందూ దేవాలయ వ్యవస్థాపక సభ్యులుగానే కాక ధర్మకర్తలుగా కూడా ఉన్నారు. డాక్టర్ ఉష విల్లపుడూ చురుకుగా, ఎదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. తన భర్తతో కలిసి సుదూర కాలినడకను, చికాగో నగర ప్రాంతాల అన్వేషణను ఉష ఎంతగానో ఇష్టపడేవారు. తోటపని, బోదన, యోగా సాధన వంటి వాటిని అమితంగా ఇష్టపడడంతోపాటు కుటుంబంతో సమయం గడపడాన్ని ఆస్వాదించేవారు.

డాక్టర్ ఉషకు 53 ఏళ్ళపాటు జీవిత భాగస్వామిగా ఉన్న ఉపేంద్రనాథ్ నిమ్మగడ్డ, కుమార్తె మాధవి నిమ్మగడ్డ, వారి మనుషులు అర్జున మరియు సూర్య ఉన్నారు. అలాగే మరెందరో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులను ఆమె వీడి వెళ్ళారు.

డాక్టర్ ఉష కేన్సర్‌పై తన వీరోచిత పోరాటంలో 2018 అక్టోబర్ 20న చివరకు పాల్గొన్నారు. ఆమెకు పిత్తాశయ క్యాన్సర్ (పాంక్రియాటిక్ క్యాన్సర్) ఉన్నట్లు 18 ఏళ్ళ క్రితం మొదటిసారిగా గుర్తించడం జరిగింది. అప్పటి నుండి ఆమె తనకెదురైన ఎన్నో ఆంటకాలను అధిగమించగలిగారు. రొమ్ము క్యాన్సర్, లింఫోయాలను జయించిన ధీశాలి ఆమె. చివరకు కాలేయ క్యాన్సర్‌కు తలొగ్గారు. ఇటువంటి భీకర పోరులో సైతం తమ అనితర సాధ్యమైన మానసిక స్థయిర్యాన్ని, శారీరక ధృడత్వాన్ని, అచంచల విశ్వాసాన్ని ప్రదర్శించారు.

– హుస్సేన్

'అంతరిక్షం' మూవీ రివ్యూ

సినిమా

ఘాజీ సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్ రెడ్డి రెండో ప్రయత్నంగా తొలి తెలుగు స్పేస్ మూవీ అంతరిక్షంను తెరకెక్కించాడు. వరుణ్ తేజ్ హీరోగా తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. టీజర్, ట్రైలర్‌లు ఆసక్తికరంగా ఉండటంతో సంకల్ప్ మరోసారి మ్యాజిక్ చేస్తాడన్న నమ్మకం కలిగింది. మరి ఆ నమ్మకాన్ని సంకల్ప్ రెడ్డి నిలబెట్టుకున్నాడా..? వరుసగా రెండు సూపర్ హిట్‌లు అందుకున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో హ్యాట్రిక్ సక్సెస్‌లను తన ఖాతాలో వేసుకున్నాడా..?

కథ : దేవ్ (వరుణ్ తేజ్) ఓ స్పేస్ సైంటిస్ట్. రష్యాలో ట్రైన్ అయిన వ్యోమగామి. ఎన్నో ఆశలతో చంద్రుడి మీద నీటి జాడలు తెలుసుకునేందుకు విప్రయాన్ అనే శాటిలైట్‌ను ప్రయోగిస్తాడు. కానీ ఆ మిషన్ ఫెయిల్ అవుతుంది. అదే సమయంలో తను ప్రేమించిన పారు (లావణ్య త్రిపాఠి) కూడా ప్రమాదంలో చనిపోతుంది. దీంతో దేవ్ స్పేస్ రిసెర్చ్‌కు దూరమవుతాడు. కానీ ఐదేళ్ల తరువాత రిసెర్చ్ సెంటర్‌కు దేవ్ అవసరం పడుతుంది. మిహిరా శాటిలైట్ కక్షనుంచి పక్కకు తప్పుకొని మరో శాటిలైట్‌ను డికొట్టబోతుందని తెలుస్తోంది. మిహిరాను దేవ్ మాత్రమే కరెక్ట్ చేయగలడని అతన్ని పిలిపిస్తారు. రియా(అదితిరావ్ హైదరి), కరణ్ (సత్యదేవ్), సంజయ్ (రాజా)లతో కలిసి స్పేస్‌లోకి వెళ్లిన దేవ్. మిహిరాను ఎలా సరిచేశాడు.? స్పేస్‌లో దేవ్ తీసుకున్న సాహసోపేత నిర్ణయమేంటి..? అన్నదే మిగతా కథ.

నటీనటులు : కెరీర్ స్టార్టింగ్ నుంచి ప్రయోగాలు చేస్తూ వస్తున్న వరుణ్ తేజ్ ప్రతీ సినిమాతో నటుడిగాను ఒక్కో మెట్టు ఎదుగుతూ వస్తున్నాడు. ఈ సినిమాలో టెంపర్ కంట్రోల్ లేని సైంటిస్ట్‌గా, ప్రేమికుడిగా, స్పేస్‌లో సాహసాలు చేసే వ్యోమగామిగా అద్భుతంగా నటించాడు. దేవ్ పాత్రకు ప్రాణం పోశాడు. రియా పాత్రలో అదితిరావ్ హైదరి సూపర్బ్ అనిపించింది. లుక్స్ తో పాటు నటన పరంగానూ మంచి మార్కులు సాధించింది. లావణ్య త్రిపాఠిది దాదాపు అతిథి పాత్రే. ఉన్నంతలో అందంతో అభినయంతో ఆకట్టుకుంది. ఇతర పాత్రల్లో సత్యదేవ్, రాజా, రెహమాన్, అవసరాల శ్రీనివాస్ తమ పాత్రల పరిదిమేరకు ఆకట్టుకున్నారు.

విశ్లేషణ : ఘాజీ సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన సంకల్ప్ మరోసారి అదే తరహా ప్రయోగం చేశాడు. అంతరిక్షం కోసం సంకల్ప్ తయారు చేసుకున్న కథనం దాదాపు ఘాజీలాగే సాగుతుంది. సినిమా ప్రారంభంలోనే మిహిరాకు సంబంధించిన డిటెయిల్స్ తో ఆడియన్స్‌లో క్యూరియాసిటీ క్రియేట్ చేసిన దర్శకుడు తొలి భాగాన్ని చాలా నెమ్మదిగా నడిపించాడు. ఎక్కువ భాగం పాత్రల పరిచయంతో పాటు స్పేస్ మిషన్ అవసరం ఏంటి అన్న విషయాలను వివరించేందుకు కేటాయించాడు. ఫస్ట్ హాఫ్‌లో లవ్ స్టోరి కూడా అంత ఆసక్తికరంగా అనిపించదు. సెకండ్ హాఫ్ అంతా అంతరిక్షంలోనే నడుస్తూ ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తుంది. రాకెట్ ప్రయోగం ఎలా జరుగుతుంది. వ్యోమగాములు ఎలాంటి కోడ్స్ వాడతారు. ఎలా కమ్యూనికేట్ చేస్తారు లాంటి అంశాల్లో సంకల్ప్ చేసిన రిసెర్చ్ తెర మీద కనిపిస్తుంది. ద్వితియార్థంలో పెద్దగా కథ లేకపోయినా.. తన కథనంతో ఆడియన్స్‌ను కట్టిపడేశాడు దర్శకుడు. సినిమాకు మరో మేజర్ ప్లస్‌పాయింట్ సినిమాటోగ్రఫి. స్పేస్‌లో ఉండే పరిస్థితులను తెర మీద కళ్లకు కట్టినట్టుగా చూపించాడు సినిమాటోగ్రాఫర్ జ్ఞానశేఖర్. గ్రాఫిక్స్ అద్భుతమనే స్థాయిలో లేకపోయినా తమకున్న బడ్జెట్ పరిధిలో మంచి అవుట్‌పుట్ ఇచ్చారు. ప్రశాంత్ విహారి సంగీతం కూడా సినిమా స్థాయిని పెంచింది. ఎడిటింగ్, నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

కల్యాణ వైభోగమే..

దేవలోకమే దిగివచ్చిందా అన్నట్లు ముఖేష్ అంబానీ ఏకైక కుమార్తె ఈషా అంబానీ (27) కి, ప్రముఖ పారిశ్రామిక వేత్త అజయ్ పిరమిల్ ఏకైక కుమారుడు ఆనంద్ పిరమిల్ (35)తో ఈనెల 12న వివాహం మహా వైభవంగా జరిగింది. వారి వివాహ నిశ్చయం ఇటలీలోని కొమేలో జరగిన విషయం తెలిసిందే. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఈనెల 8,9 జరిగిన పెళ్లి వేడుకల నిమిత్తం ఉదయ్‌పూర్‌లోని మహారానా ప్రతాప్ ఎయిర్‌పోర్టు నుంచి చార్టెడ్ విమానాలు విసుగు,విరామం లేకుండా తిరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని సెవన్, ఫైవ్‌స్టార్ హోటళ్లను అతిథుల కోసం బుక్ చేశారు. పెళ్లివారికోసం లగ్జరీ కార్లు వినియోగించారు. విందుకోసం ప్రతిష్టాత్మక ఫుడ్‌లింక్ కేటరింగ్ కంపెనీని పిలిచారు. ఈ పెళ్లికి రాజకీయనాయకులు, చిత్రపరిశ్రమ,పారిశ్రామిక వేత్తలు అందరూ కలిపి 600 మంది సెలబ్రెటీలు హాజరయ్యారు.

ప్రపంచంలోని మహామహులందరినీ ముఖేష్ అంబానీ దంపతులు ఆహ్వానించారు. పెళ్లికి అమెరికా మాజీ ప్రథమ మహిళ హిల్లరీ క్లింటన్‌తోసహా, హాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులంతా పెళ్లిలో హాజరు వేయించుకోవడానికి పోటీ పడ్డారు. ఈశా అంబానీ పెళ్లి కార్డు రూ.1.50 వేలు కాగ, చీర, పెళ్లి గౌనులు రూ.90 కోట్లు అయ్యాయని వార్తలు వెలువడ్డాయి. 24 క్యారెట్ల బంగారు తీగలతో వాటిని అల్లించారట. అందులో వజ్రాలు కూడా పొదిగినట్లు చెబుతున్నారు. ఈ పెళ్లి బట్టలను ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా రూపొందించగా, పెళ్లికుమార్తె బట్టలను అబుజని సందీప్ ఖోస్లా రూపొందించారు. ప్రముఖ మేకప్ మేన్ వర్ధన్ నాయక్ ఇషా అంబానీ (27) రాజకుమార్తెలా అలంకరించారు.

పెళ్లికుమారుడి తరపున ఆనంద్ పిరమాల్ తల్లి రూ. 30 కోట్ల డైమండ్ నక్లెస్‌ను పెళ్లికుమార్తెకు బహుమతిగా ఇచ్చారు.

దక్షిణాది నుంచి ఈ పెళ్లికి హాజరైన వారిలో రజనీకాంత్, బాహుబలి ప్రభాస్‌లు ఉన్నారు. రజనీకాంత్ అత్యంత సాదాసీదాగా ఈ పెళ్లికి తన భార్యతో సహా హాజరయ్యారు. బాహుబలికి అక్కడ అభిమానులు ఫిదా అయ్యారట. ముఖేష్ దంపతులు ఆయనను అమరేంద్ర బాహుబలిగా సంభోదిస్తూ ఆయనతో దాదాపు 40 నిముషాలు ముఖేష్ కుటుంబం గడిపినట్లు సమాచారం.

దేశంలోనే అపరకుబేరుడు ముఖేష్ అంబానీ తన కుమార్తె వివాహాన్ని వారం రోజులపాటు జరిపారు. ఈ పెళ్లిలో ఆహూతులను తీసుకొచ్చేందుకు ముంబై ఛత్రపతి శివాజీ ఎయిర్‌పోర్టుకు 50 విమానాలు తిరగగా, రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్‌కు 1000 లగ్జరీ కార్లు ఆహూతులను చేరవేశాయి. సంగీత్‌లో అమెరికన్ పాప్ గాయని బియాన్స్ పాట ఆట అందరినీ ఆకర్షించాయి. ఇందుకోసం ముఖేష్ రూ. 2 కోట్లు వెచ్చించినట్లు బాలీవుడ్ చెబుతోంది. అయితే ముఖేష్ కుంటుంబం మొత్తం కలసిన డ్యాన్స్ అందరినీ అలంకరించింది.

సూతన వధూవరులు సుఖసంతోషాలతో ఉండాలని ముఖేష్ ఉత్తర, దక్షిణాదిలో ప్రాచుర్యంపొందిన గుడులన్నింటిలో స్వయంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. అంతేకాదు పెళ్లికి ముందే 5000 మంది అనాధలు, దివ్యాంగులకు 20 రకాల పదార్థాలతో అన్నదానం జరిపారు. వీరందరికీ ముఖేష్, ఆయన భార్య నీతూ అంబానీ, కుమారులు కొసరికొసరి వడ్డించారు.

వారం రోజులపాటు ఈ తతంగం అంగరంగ వైభవంగా జరిగింది. పెళ్లి మాత్రం ముంబైలోని ముఖేష్ 27 అంతస్తుల నివాసం అంటిలియాలో జరిగింది. ఆ ఇంటిని ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పూలతో అలంకరించారు.

– ఖాన్

గుజరాత్‌కు చెందిన ముఖేష్ , నీతా అంబానీ (వైశ్యులు-బనియా) దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు.. ఆకాశ్,ఈశా కవలలు కాగ,అనంత్ చిన్నవాడు.

పిరమాల్ కంపెనీకి అజయ్ పిరమల్ (మార్వాడీ)అధ్యక్షుడిగా ఉండగా ఆయన భార్య డా. స్వాతిపిరమల్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఒకరు ఆనంద్ పిరమిల్ (అంబానీ అల్లుడు) కాగ సోదరి నందినీ పిరమాల్ పిరమాల్ కంపెనీ రియల్‌ఎస్టేట్, ఔషధ, ఆర్థిక, ఆరోగ్య సేవలు అందించడంలో పేరుగాంచింది.

ఇంతకీ ఈశా, ఆనంద్ దంపతుల్లో ఎవరు గొప్పవారో తెలుసా ? ఆసియాలోని అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ కాబట్టి ఆయన కుమార్తె ఈశా అంబానీ ఎక్కువ ఆస్తి కలిగి ఉంటుందనుకోవడం పొరపాటే ఈశాకు వ్యాపారం, తల్లిదండ్రుల సంపాదనతో 660 మిలియన్లు (రూ.660కోట్లు) సమకూరగా ఆనంద్ పిరమాల్‌కు 4.60 బిలియన్ (రూ.4,600 కోట్లు) ఆస్తులు ఉన్నాయి.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com